
మెల్లిగా అడుగులువేస్తూ, రోడ్డు కిరువైపులా ఇళ్లను గమనిస్తున్నాను. వా ప్రయాణానికి గమ్యం వున్నట్లుగా తోచడం లేదు. అయిదు రోజులుగా తెగిన గాలిపటంలా తిరుగుతూనే వున్నాను. అయినా ఫలితం శూన్యం! నేను ఎక్కని గుమ్మం ఏ ఒక్కటో! "అద్దెకివ్వం, ఫ్యామిలీయా? ఒంటరిగాళ్ళను అసలే నమ్మం!" ప్రతి చోటాయివే మాటలు.

# ఇదీ! అసలు కథ

'రాజీ'



మోహన్ టాకీస్ చౌరస్తా నుంచి బయలుదేరి 'బొబ్బిలి వీధి' లోకి కదిలాను 'రూం'ల వేటలో భాగంగా!

డాక్టరు పుష్పావతి నర్సింగ్‌హోం సందులోకి అడుగుపెట్టాను. రెండు మూడు ఇళ్లు దాటగానే 'టు లెట్' బోర్డు ఇంటి గోడపై కనబడింది. నూతనోత్సాహంతో వెళ్ళి ఇంటి తలుపులు తట్టాను. కొద్ది నిమిషాలనంతరం ఓ స్త్రీ తలుపులు తీసి "ఏం?" అన్నట్టు చూసింది.

"నమస్కారమమ్మా! మీ యింట్లో రూమ్స్ ఖాళీగా వున్నాయంటేనూ...." ఆగాను కాస్త అనీజీగా.

ఆమె నా వేపు ఓసారి నిశితంగా చూసింది. వయస్సు 30 ఏళ్ళు. భుజాన తగిలించుకున్న పంచె. మొహాన కళ్ళజోడు. అందులోంచి అతిదీనంగా కనబడుతున్న కళ్ళు. చక్కటి క్రాపు. తెల్లటి గుడ్డలు. సంస్కారవంతుడిననే అభిప్రాయం ఆమె కళ్ళలో కనబడింది.

"మీరేం చేస్తుంటారు? ఫ్యామిలీయా? అద్దె ఎక్కువయినా భరించగలరా?" ప్రశ్నల వర్షం కురిపించింది.

"నేను మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తున్నాను. ఫ్యామిలీ. నా భార్య పురిటికి పట్నంకి వెళ్ళింది. ఇల్లు బాగుంటే అద్దె ఎక్కువైనా ఫరవాలేదు." చాలా సౌమ్యంగా జవాబు చెప్పాను.

"ఈ మధ్య పెళ్ళికాని వారు భార్య పురిటికి వెళ్ళిందని అబద్ధాలాడుతున్నారు. మీరూ ఆ బాపతు కాదుగదా!?" అనుమానంగా అడిగింది.

'ఓసి నీ దుంపతెగ కనిపెట్టేసిందే!'

"అబ్బెబ్బే అలాంటిదేమీ లేదండి. నేను పెళ్ళి చేసుకుని దాదాపు ఐదు సంవత్సరాలైంది మీకు అంతగా కావాలంటే నా పెళ్ళికి సంబంధించిన ఫొటోలు చూపిస్తాను అయినా ఈ వయసు వరకు పెళ్ళి కాకుండా ఎలా వుంటారండి?" గంభీరంగా అనుమానంరాని విధంగా చెప్పాను.

"మరోలా భావించకండి. ఎందుకంటే పగటిపూట ఇంట్లో మగాళ్ళు ఎవరుండరు. అందువల్ల అడిగాను. రండి లోపల గదులు చూద్దురుగాని" అంటూ లోపలికి దారి తీసింది.

వెంట నడిచాను. గదులు ఫరవాలేదు. అద్దె మాట్లాడి అదే రోజు రూంలో చేరాను అద్దె నెలరోజులది చెల్లించి.

* * *

'బాపు' గ్రంథాలయంలో కొన్ని ప్రత్యేక పుస్తకాలను రెండు గంటలు తిరగేసి. రాత్రి ఏడున్నర ప్రాంతంలో లైబ్రరీలోంచి ఆలోచిస్తూ, నేలకు చూస్తూ పరధ్యానంగా బయటకు కదిలాను.

'ఢట్'మనే శబ్దంతో నేను ఎవరికో డాష్ కొట్టానని అర్థమై. వాస్తవంలోకి వచ్చాను. ఎదురుగా అందమైన అమ్మాయి.

"సారీ! అయాం వెరీ వెరీ సారీ! మిస్..." అన్నాను యిబ్బందిగా చూస్తూ.

"ఇట్సాల్‌రైట్ నెవర్‌మైండ్. అన్నట్టు మిమ్మల్ని ఈ మధ్య ఎక్కడో చూసినట్టుగా గుర్తుంది. మీ పేరు?" సుందరి.

"ఎక్కడా చూసి వుండరు. నేను ఈ మధ్యే ట్విన్ సిటీస్‌నుంచి వచ్చాను. నా పేరు ప్రజ్ఞకుమార్!" జవాబు చెప్పాను.

"మైనేమ్ ఈజ్ 'జ్ఞాన' ప్రస్తుతానికి సెలవ్!" పలువరుసలు తళుక్కున మెరిపించి. లేడిలా వడివడిగా లోపలికి వెళ్ళింది సుందరీమణి.

"బ్యూటీ ఫిగర్" అనుకుంటూ కదిలాను నేను. అక్కడినుంచి "సెంట్రల్ లైబ్రరీ" కెళ్ళి కొన్ని బుక్స్ రిఫర్ చెయ్యాలనుకున్నాను. కాని బాగా చీకటి పడ్డంతో ప్రయత్నం మానుకుని. హోటల్‌కెళ్ళి భోజనంచేసి. రూంకి చేరుకున్నాను. బయట ఓనరు విశ్వనాథంగారు కూర్చుండడంతో లుంగీ కట్టుకుని వారి వద్దకు వచ్చి ప్రక్కనున్న మరో కుర్చీలో కూర్చున్నాను.

రూంలో చేరి ఎనిమిది రోజులైనా ఓనరుతో మంచి పరిచయం ఏర్పడింది. కబుర్లకు కొదువలేదు.

"మిస్టర్ కుమార్ విషయాలేమైనా చెప్పండి" సిగరెట్ ఆఫర్‌చేసి అడిగాడు ఓనరు.

సిగరెట్ వెలిగించి కుర్చీలో సర్దుకున్నాను.

"సార్ మీకివ్వాళ మంచి కథలాంటి నా వాస్తవ జీవితంలో జరిగిన సంఘటన చెప్తాను. పోతే మీరు నన్ను ఎక్కడో చూసినట్టుగా వుందని అన్నారు. ఆ విషయమే ఈ రోజు మీకు వివరిస్తాను. కానీ మాస్టారు అంతా విని నన్ను అసహ్యించుకోరని. సహృదయంతో అర్థం చేసుకుంటారని ఆశిస్తా!"

"ఓకె.... ఓకె ప్రొసీడ్" ఓనరు ఉత్సాహంగా.

"దాదాపు 6 సంవత్సరాల క్రితం నేను సికింద్రాబాదు పటేల్ డిగ్రీ కాలేజీలో ఫైనలియరు చదువుతున్న రోజుల్లో. నేను మా కాలేజి ప్రెసిడెంట్‌గా పోటీకి నిలబడ్డాను. నాకు ప్రత్యర్థిగా మా సహవిద్యార్థి రవి పోటీ చేశాడు. నేను తర్వాత రవిని కలిసి పోటీనుంచి విరమించుకోవలసిందిగా హెచ్చరించాను. అయితే ఎలక్షన్లో గెలిచే అవకాశాలు వాడికే వుండడంతో తాను విరమించుకునే ప్రసక్తేలేదని చెప్పాడు. కాలేజీ రెండు వర్గాలుగా చీలిపోయింది. అయినా విజయావకాశాలు వాడికే వున్నాయి. కాలేజీలో అమ్మాయిల ఓట్లు వాడికే పడ్డాయి. కారణం అమ్మాయిలను ఏడిపించడం నా ప్రత్యేక హాబీ.

"నేను ఓడిపోవడం ఖాయంగా తెలుసుకుని. నా ప్రత్యర్థిని ఈలోకాన్నుంచి తప్పించాలని నిర్ణయించుకున్నాను. ఒక రోజు రాత్రి వాడు ఒంటరిగా సెకండ్ షో పిక్చర్‌కి వెళ్ళడం చూసి వాడు వచ్చేదారిలోని ఒక సందులో కాపుకాసి క్లోరోఫాంతో స్పృహ తప్పించాను.

తర్వాత వాడిని భుజాన వేసుకుని చీకటిలోనే మా కాలేజీ చేరుకున్నాను. వాడిని



కాలేజీ గేటువద్ద దించాను. తర్వాత నేను వెంట తెచ్చుకున్న పదునైన కత్తినితీసి కసాయిలా వాడిగొంతు కోసేశాను. రక్తం నా మొహాన చిందినా లెక్కచేయకుండా మెడకోసి తలకాయను వేరుచేసి. అట్లాగే కాళ్ళు చేతులు శరీరాన్నుంచి విడదీసి కాలేజీ గేటుకి పొందికగా అమర్చాను. హత్య స్థలంలో ఎలాంటి వస్తువులు. ఆధారాలు లేకుండా చూసుకుని. అక్కడి నుంచి వెళ్ళి ఓ పాడుబడ్డ బావిలో కత్తిని. గ్లవు స్ పారేశాను. మరో నిర్మానుష్య ప్రాంతంలో స్నానంచేసి. దొడ్డి దారి గుండా ఇంట్లోకి చేరుకుని రెండు నిద్ర మాత్రలు మింగి పడుకున్నాను.

"ఆ మర్నాడు గట్టిగా కుదుపుతుంటే మెలకువ వచ్చింది. సమయం ఎనిమిది గంటలు. మా నాన్నగారు పేరున్న క్రిమినల్ లాయర్. పోలీసులు అనుమానంతో నన్ను అరెస్టు చేశారు. అయితే హత్య నేనే చేశానని నిరూపించడానికి ఏ ఆధారాలు దొరక్క. దానికితోడు మా నాన్నగారి చాకచక్యంవల్ల ఆ కేసుకు నేను సంబంధం లేని వ్యక్తిగా తేల్చబడ్డాను. హత్య జరిగిన మర్నాడు నా ఫోటో వేయని పత్రిక తెలుగు దేశంలో లేదనే చెప్పాలి. రాష్ట్రంలో తీవ్రం సంచలనం రేపింది. నిర్భయంగా తిరిగాను. ఎలక్షన్ రద్దు చేశారు. క్రమేపి ప్రజలు మరిచిపోయారు. కేసు మూత బడింది.

"కాని యిప్పటికీ నాకా హత్యా దృశ్యం గుర్తుకువస్తే నేను ఘోరమైన పాపం చేశానని పశ్చాత్తాపపడతాను. ఆ తర్వాత నేను చీమకు కూడా హాని తలపెట్టలేదు." చెప్పడం ముగించి ఓసరు విశ్వనాథంగారి మొహంలోకి చూశాను.

ఆయన మొహం కందగడ్డలా మారింది. చిగురుటాకులా శరీరం సన్నగా వణక సాగింది. నన్ను రాక్షసుడిని చూస్తున్నట్టు చూడసాగాడు. రక్తప్రసారం స్తంభించి పోయినట్టుగా వుంది. భయంకర దృశ్యం చూసిన వాడిలా వుంది. ఆయన మొహం ఆయన అణువణువునా భయం గోచరిస్తోంది.

"ఏంటి మాస్టారు, టికెట్ ఈజీ.






కాలమ్ నిడివి కథ

# పందెం

"ఆ పంద మార్చి నలభై పెట్టండి. ఇంటి వాళ్ళు గోలపెట్టేస్తున్నారు. మన మీటరు మనకుంటే బావుణ్ను. ఇష్టం వచ్చినన్నివాట్ల బల్బు పెట్టుకోవచ్చు." శ్రీమతి అంది.

"ఆ గుడ్డి వెలుగులో ఏం చదువు కుంటాం" విసుక్కుంటూ లేచాను బల్బు మార్చడానికి.

అప్పటికే సాయంత్రం నుంచి వెలుగు తున్న బల్బేమో. బాగా వేడెక్కిపోయింది.

"ఆ తువ్వాలందుకో" అన్నాను.

"ఏం! బల్బెంత వేడిగా వుందా....?"

"ముట్టుకు చూస్తే తెలుస్తుంది. ఎంత వేడిగా వుందో...."

"ఆ మాత్రం వేడి వోర్చలేకపోతే మీరేం మగాళ్ళండీ..." నవ్వుతూ అంది.

"నువ్వు పెద్ద అడదానివిగనీ- ఈ బల్బు వుత్తిచేత్తో పట్టుకో చూద్దాం...."

"ఎంత పందెం....?"

"రూపాయిస్తాను."

"బోడి రూపాయికోసం చెయ్యి కాల్చు కోవాలా?"

"మరి....!"

"పందిస్తే ప్రయత్నిస్తా...."

"పందా....! దులుపుకు రావాలి...."

"దులుపుకొస్తారో... ఏరుకొస్తారో...."

"పోనీ రెండిస్తా...."

"పది తగ్గిస్తా....తొంభై చాలు...."

"అయిదు...."

"ఎనభై ...."

"పది...."

"డెభ్భై...."

"ఇరవై ...."

"అరవై ...."

"ముప్పై...."

"ఏభై"

"ఆఖరిమాట నలభై ఇస్తా...."అన్నాను నేను.

"సరే మీ మాటే కానివ్వండి...." ఉత్తి చేత్తో బల్బు అందుకుంది శ్రీమతి.

అప్పటికే అది చల్లారిపోయి అర గంటైంది.

—అంగర వెంకటశివప్రసాదరావు

వాస్తవం కాని కథలావుంది కదూ! నిద్ర వస్తోంది నేను వెళ్తాను. గుడ్‌బై" చెప్పి చక చక రూంలోకి వచ్చి తలుపులు మూసి లైటు ఆర్పి కిటికీలోంచి ఆయన్ను గమ నించసాగాను.

ఆయన మొహం నెత్తురు రంగులోంచి మామూలుగా క్రమంగా మారింది. నా గది వేపు భయంగాచూసి. ఎవరో తరుముతున్న వాడిలా పరిగెత్తి ఇంట్లోకి వెళ్ళి తలుపు బంధించుకున్నాడు.

నేను చిన్నగా నవ్వుకుని పడకవేపు కదిలాను.

* * *

"తిలక్ గార్డెన్"లో కూర్చుని. ఏమీ తోచక పచ్చగడ్డి పరకల్ని కొరకసాగాను. రూంలో చేరి దాదాపు 20 రోజులు కావ స్తోంది.

"హలో కుమార్" అంటూ వచ్చి ప్రక్క జేరగిలబడింది జ్ఞాన.

"హలో!" విష్ చేశాను. 'విషయా లేంటి?' కళ్ళతో అడిగాను.

"ఆ ఏమున్నయ్! పనేమీలేదు పెళ్ళి కాలేదు. టైం పాస్ యిక్కడికి వస్తున్నా మీ కంపెనీ దొరుకుతోంది." కళ్ళు చక్రాల్లా త్రిప్పుతూ చెప్పింది జ్ఞాన.

"మరి టైంపాస్‌కి పెళ్ళి చేసుకోరాదూ?" అడిగాను.

"అదే వేటలో వున్నాను" -కొంటె సమాధానం.

"అది సరేకాని నీకీ రోజు ఓ గమ్మత్తైన నిజం చెప్తాను. నీవు లైబ్రరీలో నన్ను ఎక్కడో చూశానని అన్నావుగదా. కరెక్ట్ నన్ను చూశేదుకదూ నా ఫొటో పేపర్లో చూశావు. దానికి సంబంధించిన విషయాలే యిప్పుడు చెప్తా! అగాను.

"చెప్పండి"అంటూ ఆసక్తిగా ముందుకు జరిగింది. పార్కులో ఓమూలగా వున్నాం. కాబట్టి ఎవరూ చూడ్డంలేదు. మాట్లాడినా ఎవరికీ వినపడవు. సర్దుకుని చెప్పసాగాను.

"నీవు ఆ మధ్య అత్యంత ప్రజాదృష్టికి వచ్చిన హంతకులు బిల్లా. రంగాల గురించి తెలుసుకునే వుంటావ్. ముందు కొద్దిగా నా గురించి చెప్తాను.

"నాకు చిన్నప్పటినుంచి ట్రాజడీ అంటే యిష్టం. చిన్న వయసులో పురుగులను చంపుతుండేవాన్ని. తర్వాత ఎలుకల్ని. కోళ్ళను. పిల్లులను. కుక్కలను సరదాగా చంపేవాన్ని. శాడిజం అంటే తెల్సుగా. అదే టైపు. వాటిని చంపుతే నాకు ఆనం దంగా వుండేది. రోజూ దేన్నో ఒకటి చంపేవాన్ని, మనుషుల్ని మినహా.

నాకు చదువు పెద్దగా అబ్బలేదు. స్కూల్లో తోటివాళ్ళను బావబాది ఆనం దించేవాణ్ణి. క్రమశిక్షణలో పెంచేందుకు తలి తండ్రులు లేరు. క్రమ క్రమంగా మనుషుల్ని కూడా చంపాలని ఉబలాటంగా వుండేది. నా హృదయం ఎప్పుడెప్పుడు చంపాలా? అని ఉబలాటపడేది. కాని మనుషులను చంపడం అతి పెద్దనేరం. నేరంకాని రీతిలో చంపడమెలా అని ఆలో చిస్తుండేవాణ్ణి.

"కాలం దొర్లసాగింది. చచ్చి చెడి చివరకు ఓ ఉద్యోగాన్ని సంపాదించాను. ఉద్యోగరీత్యా నేను మనుషుల్ని చంపితే నేరం కాదు. పైగా పారితోషికం.... యిప్పుడు చెప్పు నా ఉద్యోగం ఏమిటో?...." అగాను.

ఆశ్చర్యంగా నా వేపు చూడసాగింది.

"సైనికుడిననుకున్నావా? కాదు. నేను కోర్టులు ఉరిశిక్షలు వేసిన వ్యక్తుల్ని ఉరి తీస్తాను. నా ఉద్యోగం ఇదే। నా అసలు పేరు చెప్పను? 'ఫకీరా'. ఆ మధ్య తిహార్ జైల్లో బిల్లా. రంగాలను ఉరి తీసింది నేనే. ఇప్పటికి 27 మందిని ఉరి తీశాను. అయితే నేను అజ్ఞాతంగా వుంటాను. ప్రభుత్వం నాకు ఫలానా రోజు ఉరి ఉంది అని సీక్రెట్ మెసేజ్ పంపుతుంది. వచ్చి ఉరి తీసి పారితోషికం పుచ్చుకు వెళ్తాను. మళ్ళీ చోటు మారుస్తాను. మనుషుల మధ్యే తిరుగుతాను. కాని నా ఉనికి బయటపడ నీయను. తెలిస్తే జనం హడలిపోతారు. అస హ్యించుకుంటారు. ఈమధ్య ఆఫర్సు ఏమీ లేవు.

"పోతే ఈమధ్య మొన్న ప్రముఖ వ్యక్తి 'మక్బుల్ భట్'ను ఉరి తీసిన ఖ్యాతి నాదే. పత్రికల్లో ఏవిధంగానైతేనేమి నా ఫొటోలు. వివరాలు వచ్చాయి. అంతే. అప్పుడు మొద లయ్యాయి నాకు అసలు బాధలు.సమస్యలు. 'మక్బుల్ భట్'కి విదేశీ వ్యక్తుల మద్దతు వుండేది. ఆయన్ని ఉరి తీసినందుకు వారు నాపై కత్తి కట్టారు. నాపై హత్యా ప్రయత్నాలు మొదలయ్యాయి. నా సమ స్యను హోంమంత్రికి తెలియజేసి రక్షణ కోరాను. మంత్రిత్వశాఖలోని ప్రముఖ వ్యక్తులు నాకు ఒక సలహా ఇచ్చారు. ఆ ప్రకారమే నేను వేషం మార్చుకొని ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కేంద్ర మైన నిజామాబాదుకి వచ్చి రహస్య జీవనం సాగిస్తున్నాను.

"నా నిజస్వరూపం చూస్తే హడలిపోతావ్. ఇది మారువేషం. పోతే నాకు భారతదేశం లోని చాలా భాషలు అనర్గళంగా మాట్లాడం వచ్చు.

నాతో నీ పరిచయం కలిగిన తర్వాత

నా ఈ జీవితంపట్ల ఆసక్తి తగ్గిపోయింది. దైవ చింతనలో పడ్డాను. నేను చేస్తున్నపని నేరం కానప్పటికీ, నైతికంగా ఆలోచిస్తే అది ఎంత పాపమో ఆలోచించాను. అందుకే ఈ జీవితానికి స్వస్తి చెప్పి పెళ్ళి చేసుకుని ఓ సామాన్య మానవుడిలా జీవించాలని అనుకుంటున్నాను. తగిన అమ్మాయిని చూస్తున్నాను. పై అధికార్లకు తెలియజేసి ఉద్యోగానికి రాజీనామా చేస్తాను. ఇంతకీ ఈ విషయంలో నీవేం చెప్తావు జ్ఞాన...." చెప్పడం ముగించి ప్రక్కకు చూశాను

జ్ఞాన లేదు. ముందుకు చూస్తే–తడబడుతున్న అడుగులతో వడివడిగా పరుగెత్తి వెళ్తోంది. నడకలో వణుకు. పిచ్చి పట్టిన దానిలా ఉరుకుతోంది.

చిన్నగా నవ్వుకుని నేను మెల్లిగా లేచాను.



హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన 'వాహిని' ఎ.పి.యస్.ఐ.డి.సి. ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న సభాసామ్రాట్ శ్రీ కె. వి. భాస్కరరావు (ఆంధ్ర బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజరు). వేదికపై నున్నవారు ఆ సంస్థ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డి. ఐ.ఎ.ఎస్. మరియు 'వాహిని' అధ్యక్షులు శ్రీ ప్రకాష్‌రెడ్డి.

* * *

ఆరో రోజున జ్ఞాన. విశ్వనాథంగార్లకు ఒకే విధమైన సారాంశంతో కూడిన ఉత్తరాలు అందాయి.

ఉత్తరాల్లోని విషయాలివి.

నా అసలు పేరు ప్రజ్ఞకుమార్. చదువు యం.ఏ. (సైకాలజీ) గోల్డ్ మెడల్ గ్రహీతను. ఆ సందర్భంగా తెలుగు దిన పత్రికల్లో నా గురించి వివరాలు వ్రాశారు.

ప్రస్తుతం 'రిసెర్చ్'. 'భయం'అనే టాపిక్ పైన. మీకు కల్గిన ఇబ్బందికి క్షంతవ్యుణ్ణి. ఇవి అసలు సిసలైన వాస్తవ విషయాలు.


నవజ్యోతి పబ్లికేషన్స్ విజయవాడ 2

నవజ్యోతి నవలా కుసుమాలు

-చిట్టూరెడ్డి సూర్యకుమారి

సూర్యచంద్ర
చిత్రభూమి సీరియల్
రు 15-00

రాగజ్వాల
ఆంధ్రపత్రిక సీరియల్
రు 15-00

సంగీత ఆంధ్రభూమి సీరియల్ రు 10-00

లల్లాదేవి

తిరుచరణాలు
ఆంధ్రపత్రిక సీరియల్
రు 20-00

ఛత్రపతి శివాజీ
డైరెక్టు నవల
రు 20-00

శ్వేతనాగు ఆంధ్రప్రభ సీరియల్ రు 20-00

పోలాప్రగడ రాజ్యలక్ష్మి
ఇటుపోరు-అటుపోరు
ఆంధ్రజ్యోతి సీరియల్
రు 15-00

పాటిబండ్ల విజయలక్ష్మి
ప్రేమానందలహరి
విజయ సీరియల్
రు 20-00

శ్రీమతి సూర్యకాంతం (సినీనటి) ఇంటింటి వంటలు రు 15-00

పుస్తకం ధరలో 10/- రూపాయలు M.O. చేయండి
మిగిలిన మొత్తానికి V.P.P. లో పుస్తకం పంపగలము.

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరురోడ్ విజయవాడ-2

NAVRANG



వెలువడినవి...

జులై '84 విడుదలలు

| | |
|---|---|
| వెన్నెల మెట్లు - మైనంపాటి భాస్కర్ | 20-00 |
| రాక్షసీ - నీ పేరు రాజకీయమా... ఆదివిష్ణు | 16-00 |
| మోహనరూప - మాదిరెడ్డి సులోచన | 15-00 |
| సంధ్య - మాదిరెడ్డి సులోచన | 15-00 |

మే '84 విడుదలలు

| | |
|---|---|
| యక్షగానం - మాదిరెడ్డి సులోచన | 17.00 |
| హ్యూమరాలజీ - యర్రంశెట్టి శాయి | 18.00 |
| సంధ్యాకల్యాణం - పోల్కంపల్లి శాంతాదేవి | 15.00 |
| హంసధ్వని - కొమ్మనాపల్లి గణపతిరావు | 20.00 |
| బుద్ధిజీవి - మైనంపాటి భాస్కర్ | 12.50 |
| దేవుడూ నీ కులమేమిటి? - యండమూరి వీరేంద్రనాథ్, వీరభద్రరావ్ పమ్మి, డి. ప్రభాకర్ | 15.00 |

పుస్తకం ధరలో 10 రూ.లు M.O. చేయండి.
మిగిలిన డబ్బుకి V.P. లో పంపగలం!

నవసాహితీ బుక్ హౌస్,
ఏలూరు రోడ్, విజయవాడ-520002

PRAGATHI